క్లుప్తంగా

నాడు- నేడు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న అధికారులు

వేపాడ: మనబడి నాడు–నేడు పథకం రెండో విడతలో భాగంగా నీలకంఠరాజపురం ఉన్నత పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఎంపీడీఓ ఎస్.ఎస్.కె.పట్నాయక్, ఎంఈఓ శ్రీదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దేవి మంగళవారం పరిశీలించారు. నిర్మాణ పనుల ను,త రగతి గదుల్లో విద్యుత్ వైరింగ్, రన్నింగ్ వాటర్ సదుపాయం, ఫర్నీచర్ ఏర్పాటును పరిశీలించి, హెచ్ఎం కృష్ణారావుకు పలు సూచనలు చేశారు. వేసవి సెలవులు పూర్తయ్యేసరికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో పీడీ శ్రీనివాసరావు

మెరకముడిదాం: మండలంలోని గరుగుబిల్లి ఉన్నతపాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక య్యారు. బాలుర విభాగంలో వి.వైకుంఠం బాలికల విభాగంలో సీహెచ్.ప్రసన్న, ఏ.ఆదిలక్ష్మి, పి.హాసిని జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారని హెచ్ఎం డి.అప్పన్న మంగళవారం తెలిపారు. వీరు జూన్ 6 వ తేదీ నుంచి 12వ తేదీ వరకు న్యూఢిల్లీలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. విద్యార్థులను, పీడీ శ్రీనివాసరావు ను హెచ్ఎం, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

లక్కవరపుకోట: మండలంలోని ఖాసాపేట గ్రామంలో బినామీ రేషన్ డీలర్‌ను తప్పించి సక్రమంగా సరుకులు పంపిణీ చేయాలని ఆ గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు కోళ్ల కృష్ణ, పత్రి ప్రసాద్,పోతల సత్యారావు,రామారావు తదితరులు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మంగళవారం వారు ఆందోళన చేశారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలోని రేషన్ డిపో డీలర్ ఐ.పార్వతిపై గతంలో 6–ఏ కేసు నమోదు చేసి సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. అప్పటిలో రేషన్ పంపిణీ బాధ్యతలు స్థానిక మహిళా మండలి సభ్యులకు అధికారులు అప్పజెప్పారని, అయితే వారు కాకుండా గ్రామానికి చెందిన పోస్టు మాస్టర్ చొక్కాకుల సూర్యనారాయణ సరుకులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఆయన సరుకుల పంపిణీ సక్రమంగా చేయడం లేదని, లబ్ధిదారులతో దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు.ఈయన్ని సీఎస్‌డీటీ ప్రోత్సహిస్తున్నారని, సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అనాథలను ఆదుకోవడంలోనే సంతృప్తి



ఆశ్రమానికి రిఫ్రిజరేటర్‌తో పాటు పౌష్టికాహారం అందజేస్తున్న ఎమ్మెల్యే భార్య దేవీఅనురాధ

బొండపల్లి: అనాథలను ఆదుకోవడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. ఈనెల 24 ఎమ్మెల్యే అప్పలనర సయ్య వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఒంపల్లిలోని అనాథ ఆశ్రమానికి రూ.50 వేల విలువైన రిఫ్రిజరేటర్, ఆశ్రమంలోని 135 మంది పిల్లలకు పౌష్టికాహారం సమకూర్చారు. వీటిని ఎమ్మెల్యే భార్య బొత్స దేవీఅనురాధ ఆశ్రమానికి మంగళవారం అందజేశారు. పిల్లలతో ఆమె కాసేపు ముచ్చటించారు. ఆశ్రమంలో పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని ఆమె చెప్పారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు



గంట్యాడ: సీఎం జగన్ సందేశంతో కూడిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ హైమావతి



గుర్ల: వైఎస్సార్ ఆసరా స్టిక్కర్లను లబ్ధిదారుల ఇళ్లకు అతికిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, నాయకులు

గుర్ల: మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీని వాసరావు అన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా సంఘాల సభ్యులకు 2019 ఎన్నికల నాటికి ఉన్న రుణాలను నాలుగు విడతల్లో మాఫీ చేస్తామని జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. చెప్పిన మాట ప్రకారం ప్రభుత్వం ఇప్పటివరకు మూడు విడతలకు సంబంధించిన నగదు ను డ్వాక్రా సంఘాల సభ్యుల ఖాతాల్లో జమచేసింది. ఈ సందర్భంగా వెలుగు సిబ్బంది లబ్ధిదారుల బయోమెట్రిక్ నమోదు చేపడుతుండగా.. ప్రజాప్రతినిధులు, నాయకులు వారి ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తూ, ఆసరా పథకం స్టిక్కర్లను ఇంటింటికీ అతికిస్తున్నారు. అందులో భాగంగానే మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమాన్ని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు పరిశీలించారు. ప్రజాప్రతిని ధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఆసరా పథకం లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. పథకం ద్వారా లబ్ధిచేకూరిందా లేదా అని ఆరా తీసి, సీఎం జగన్ సందేశంతో కూ డిన కరపత్రాలను అందజేశారు. అనంతరం ఆసరా స్టిక్కర్లను ఇళ్లకు అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసరా పథకం కింద మండలంలోని 1,254 డ్వాక్రా సంఘాల సభ్యుల ఖాతాల్లో మూడో విడతగా రూ.8.6 కోట్లను ప్రభుత్వం జమ చేసిందని చెప్పారు. మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉంటున్న సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. డీఆర్‌డీఏ పీడీ కళ్యాణ చక్రవర్తి, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు. ఎంపీడీఓ కళ్యాణి, తహసీల్దార్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కొత్తవలస: మహిళలకు సీఎం జగన్ సందేశపత్రాలను అందజేస్తున్న వెలుగు సిబ్బంది

మహిళలు అభివృద్ధి సాధించాలి..

గంట్యాడ: ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎంపీపీ పీరుబండి హైమావతి అన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా లబ్ధి పొందిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు పంపిణీ చేయనున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డి సందేశంతో కూడిన కరపత్రాలను మండలంలోని రామవరం గ్రామంలో మంగళవారం ఆమె ఆవిష్కరించారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏపీఎం శ్రీనివాస్, సీసీ చినబాబు తదితరులు పాల్గొన్నారు.

1,295 సంఘాలకు రూ.8.86 కోట్లు

కొత్తవలస: వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడతకు సంబంధించి లబ్ధిదారుల బయోమెట్రిక్ సేకరణతో పాటు వారికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సందేశంతో కూడిన కరపత్రాలను పంపిణీ చేస్తున్నామని వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని వియ్యంపేట గ్రామంలో ఆసరా పథకం లబ్ధిదారులకు మూడో విడత డబ్బులు జమ అయినట్లు వారి నుంచి మంగళవారం రసీదులు తీసుకున్నారు. ఏపీఎం మాట్లాడుతూ ఆసరా పథకం మూడో విడతలో భాగంగా మండలంలోని 1,295 సంఘాల్లోని 15,365 సభ్యుల ఖాతాల్లో రూ.8.86 కోట్లు ప్రభుత్వం జమచేసిందని తెలిపారు.వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.



వేపాడ: సీఎం జగన్ సందేశ పత్రాలను లబ్ధిదారులకు అందిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, తదితరులు

1059 సంఘాలకు రూ.6.63 కోట్లు

వేపాడ: మండలంలోని 1,059 డ్వాక్రా సంఘాల్లో 11,978 మంది సభ్యుల ఖాతాల్లో ఆసరా మూడో విడతగా రూ.6.63 కోట్లు జమ చేసినట్లు ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు చెప్పారు. వేపాడలో వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆసరా లబ్ధిదారుల డిజిటల్ బయోమెట్రిక్ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, పంచాయతీరాజ్ జోనల్ కన్వీనర్ మెరపల సత్యనారాయణ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, వేపాడ ఎంపీటీసీ

వైద్యాధికారుల తీరుపై అసహనం

- 104 ద్వారా ఏయే సేవలందిస్తారో తెలియకపోతే ఎలా..?
- మండల సర్వసభ్యసమావేశంలో వైద్యాధికారులపై జెడ్పీ చైర్మన్ ఆగ్రహం
- ఫోన్‌లో డీఎంఅండ్‌హెచ్‌ఓకు ఫిర్యాదు



వైద్యాధికారులపై డీఎంఅండ్‌హెచ్‌ఓకు ఫోన్‌లో ఫిర్యాదుచేస్తున్న జెడ్పీచైర్మన్ శ్రీనివాసరావు

మెరకముడిదాం: 104 ద్వారా రోగులకు ఏయే వైద్య పరీక్షలు చేస్తారో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పీహెచ్‌సీల) వైద్యాధికారులకే తెలియకపోతే ఎలా అని జిల్లా పరిషత్ చైర్మ న్ మజ్జి శ్రీనివాసరావు మెరకముడిదాం, గర్భాం పీహెచ్‌సీల వైద్యాధికారులు అజిత్‌బాబు, అజయ్‌కుమార్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ తాడ్డి కృష్ణవేణి అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం మంగళవారం నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ శాఖల వారీగా సమీక్షించారు. మెరకముడిదాం, గర్భాం పీహెచ్‌సీల వైద్యాధికారులు తమ శాఖకు చెందిన వివరాలను వెల్లడిస్తుండగా.. గ్రామాల్లో 104 వాహనం ద్వారా గ్రామాల్లో ప్రజలకు ఏయే వైద్యపరీక్షలు చేస్తుంటా రని జెడ్పీ చైర్మన్ వైద్యాధికారులను ప్రశ్నించారు. దీనికి వైద్యాధికారులు సరిగా సమాధానం చెప్పలేకపోవడంతో వారి తీరుపై చైర్మన్ అసహనం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి (డీఎంఅండ్‌హెచ్‌ఓ)తో చైర్మన్ ఫోన్‌లో వైద్యాధికారులపై ఫిర్యాదు చేశారు. 104 ద్వారా ఏయే వైద్యపరీక్షలు చేస్తారో వైద్యులకే తెలియకపోతే, రోగులకు ఏం సేవలు అందిస్తారని, 104 సేవలపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించి, తర్వాత గ్రామాల్లో కరపత్రాల ద్వారా ప్రచారం చేయించాలని డీఎంఅండ్‌హెచ్‌ఓకు సూచించారు. మన బడి నాడు–నేడు పనులపై ఎంఈఓ రామారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పార్వతికి జెడ్పీ చైర్మన్ పలు సూచనలు చేశారు.మండలంలో నాడు–నేడుకు ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులకు సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తయారుచేసిన ఎస్టిమేట్ల ఆధారంగా క్షేత్రస్థాయిలో పాఠశాలల్లో చేపట్టాల్సిన పనులను గుర్తించాలని ఆదేశించారు. పనులకు ఇంజినీరింగ్ అధికారులు వేసిన నిధుల అంచనా సరిపోతుందో లేదో పరిశీలించాలని, దీనిపై మళ్లీ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హెచ్ఎంలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి సమీక్ష నిర్వహించుకోవాలని చెప్పారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు వరి విత్తనాలు, ఎరువులకు ఇబ్బందులు తలెత్తకూడదని, సకాలంలో రైతులకు విత్తనాలు,ఎరువులు పంపిణీ చేయాలని ఏఓ శ్రావణితేజను చైర్మన్ ఆదేశించారు. జిల్లాపరిషత్ డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్, డీపీఓ శ్రీధర్‌రాజా, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, నాయకులు కోట్ల విశ్వేశ్వరరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థిని సన్మానిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

మెరకముడిదాం: పదోతరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలంలోని 31 మంది విద్యార్థులను మండల కేంద్రంలో జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు మంగళవారం సన్మానించారు. విద్యార్థులకు షీల్డులతో పాటు స్మార్ట్‌వాచ్‌లను అందజేశారు. అలాగే మోడల్‌స్కూల్ విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణత సాధించడంతో ప్రిన్సిపాల్ డి.వి.ఎస్. అరుణను సన్మానించారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, ఎంపీపీ తాడ్డి కృష్ణవేణి, నాయకులు తాడ్డి వేణు గోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, బూర్లె నరేష్‌కుమార్, జెడ్పీ సీఈఓ రాజ్‌కుమార్, ఎంపీడీఓ పి.రామకృష్ణ , పలు పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధికారులు ఉదాసీనత వీడాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట: సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకని.. అధికారులు ఉదాసీనత వీడి సక్రమంగా పని చేయాలని, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల సర్వసభ్య సమావేశంలో కోరారు. ఎంపీపీ సో మేశ్వరరావు అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం మంగళవా రం నిర్వహించారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ రఘు రాజు మాట్లాడుతూ సచివాలయాల్లో సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని, సర్వేయర్లు ఎప్పుడు ఫోన్ చేసినా సర్వేలో ఉన్నామంటూ సచివాలయంలో ఉండడం లేదని, 104 వాహనం ఏరోజు ఏ గ్రామం వెళుతుందో తెలియడం లేదని అన్నారు. సర్వసభ్య సమావేశాలు టీ,బిస్కట్లకే పరిమితమయ్యాయని, సభలో చర్చించిన సమస్యలు పరిష్కారం కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు.జగన్ అన్న ఇళ్లకు బిల్లులు చేయకుండా, 15 ఏళ్ల క్రితం కట్టిన ఇంటికి హౌసింగ్ అధికారులు లంచం తీ సుకుని బిల్లు చేశారని చామలాపల్లి సర్పంచ్ సూర్యారావు ఆరోపించారు. పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మాట్లాడుతూ తమ సచివాలయాల్లో ఏనాడూ పూర్తి సిబ్బంది ఉండడం లేదని, సమా వేశం దృష్టికి తీసుకువచ్చారు. వైస్ ఎంపీపీలు ఐ.సుధారాజు, పి.వెంకటరమణ పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులాహ్వానం

వేపాడ: మండలంలో ఖాళీగా ఉన్న మూడు గ్రామ వలంటీర్ పోస్టులకు అర్హులనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ ఎంపీడీఓ బి.ఎస్.ఎస్.కె పట్నాయక్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రామస్వామిపేట పంచాయతీలో వలంటీర్ పోస్టును బీసీ–డి (జనరల్) నల్లబిల్లిలో బీసీ–డి (పురుషుడు), పాటూరులో బీసీ–డి (మహిళ)కు కేటాయించినట్లు పేర్కొన్నారు. పదోతరగతి ఉత్తీర్ణులై, సంబంధిత పంచాయతీకి చెందిన 18ఏళ్ల నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులని, 24వ తేదీ సాయంత్రంలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 25న దరఖాస్తుల పరిశీలన,26న ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు.

అర్హులందరికీ పథకాలు

గుర్ల: అర్హులందరికీ పథకాలు అందిస్తున్నామని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు తెలిపారు. మండలంలోని తాతావారి కిట్టాలిలో రెండోరోజు మంగళవారం' గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం వారు నిర్వహించారు. నాయకులు బెల్లాన బంగారునాయుడు, తోట తిరుపతిరావు, సర్పంచ్ బెల్లాన మంగమ్మ, అధికారులు పాల్గొన్నారు.

మరో 30 ఏళ్లు జగనే సీఎం



కేకు కట్ చేస్తున్న ఎంపీపీ చలం నాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు

బొండపల్లి: రాష్ట్రంలో మరో 30 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగనున్నారని, అందులో ఎలాంటి సందేహం లేదని ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు అన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మండలంలోని దేవుపల్లి గ్రామంలో మంగళవారం సంబరాలు నిర్వహించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ కేకు కట్ చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు రాపాక వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇట్లా తిరుపతిరావు,రాపాక మనోజ్ కార్యకర్తలు, గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు వందనం



శృంగవరపుకోట: ఎస్.కోటలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తదితరులు



బొండపల్లి: గొల్లుపాలెంలో వలంటీర్లను సత్కరిస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు,అధికారులు



జామి: ఎం.కె.వలసలో వలంటీర్లను సత్కరిస్తున్న ఎంపీపీ అరుణ, ఇతర ప్రజాప్రతినిధులు



గజపతినగరం : వలంటీర్లను సత్కరిస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక, జెడ్పీటీసీ తవుడు



గుర్ల: కెల్లలో వలంటీర్లను సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కొత్తవలస: కంటకాపల్లిలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు తదితరులు



దత్తిరాజేరు: వలంటీర్లను సన్మానిస్తున్న నాయకులు,అధికారులు

ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరవేయడంలో గ్రామవలంటీర్ల సేవలు అమోఘమని, వారి సేవలకు వందనం తెలుపుతున్నామని ప్రజాప్రతినిధులు అన్నారు. వలంటీర్ల సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం వారిని సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర పథకాలతో సత్కరించి, నగదు పురస్కారాలను అందిస్తోంది. ఎస్.కోట, గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గాల్లోని పలుగ్రామాల్లో వలంటీర్ల సత్కార కార్యక్రమాలు కొద్దిరోజులుగా కొనసాగుతున్నాయి. మంగళవారం పలు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. కొత్తవలస మండలంలోని కంటకాపల్లి, చిన్నరావుపల్లి,కాటకాపల్లి గ్రామ సచివాలయాల పరిధి వలంటీర్లు, ఎస్.కోట–1,4,5 సచివాలయాల వలంటీర్లకు మంగళవారం నిర్వహించిన సత్కార కార్యక్రమాలకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అతిథిగా హాజరయ్యారు.

– సాక్షి నెట్‌వర్క్

ఘనంగా అమ్మవార్ల పండగ

జామి: అన్నంరాజుపేట గ్రామదేవత దుర్గాలమ్మ పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, పూజలు చేశారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య,ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

గంట్యాడ: మండలంలోని లక్కిడాం గ్రామంలో పరదేశమ్మ పండగ సందర్భంగా అమ్మవారిని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర సయ్య మంగళవారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరుబండి జైహింద్ కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, నాయకులు నారాయణ మూర్తి రాజు, కిలపర్తి అప్పలనాయుడు పాల్గొన్నారు.

బొండపల్లి: కెరటాం గ్రామంలో పైడితల్లమ్మ పండగ మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యతో పాటు విజయనగరం ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్ అమ్మవారిని దర్శించుకున్నారు. సర్పంచ్ నంబూరి రాజేష్,(బుజ్జిరాజు)తో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు జి.ఎస్.ఎస్.వర్మ, ఆలయ నిర్మాణకర్త ఎస్.ఆర్.కె.సతీష్ వర్మ,డి.ఎస్.రావు,జి.ఎస్.ఎన్.వర్మ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.



జామి: దుర్గాలమ్మకి పూజలు చేస్తున్న మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ



గంట్యాడ: పరదేశమ్మ ఆలయం వద్ద ఎమ్మెల్యే అప్పలనరసయ్య, తదితరులు

టీడీపీకి సమాధి కట్టే రోజులు దగ్గరపడ్డాయి



మానవహారంగా ఏర్పడి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

లక్కవరపుకోట: రాష్ట్రంలో టీడీపీకి బహుజనులు, పేద ప్రజలు అంతా కలిసి సమాధి కట్టే రోజులు దగ్గరపడ్డాయని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడు బాబు అన్నారు. ఈనెల 18వ తేదీన ఎస్.కోట పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రతిపక్షనేత, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు దళిత,పేద,బలహీన,మైనార్టీ వర్గాలను ఉద్దేశించి చేసిన అనుచిత వాఖ్యలపై ఎల్.కోట మండల కేంద్రంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి ఎంపీడీఓ కార్యాలయం నుంచి అరకు – విశాఖ రోడ్డు వరకు ర్యాలీ చేశారు. అక్కడ మానవ హారంగా ఏర్పడి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన దిష్టి బొమ్మను దహనం చేశారు. నాయుడుబాబు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు,ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో ఇళ్లపట్టాలు అందించి, ఇళ్లు కట్టిస్తుంటే..ఆస్థలాల్లో సమాధులు కట్టుకుంటే బాగుంటుందని చంద్రబాబు అపవిత్రంగా మాట్లాడం తగదని అన్నారు. పేదలు బాగుపడడం ఆయనకు నచ్చదని దుయ్యబట్టారు. ఎల్.కోట, కొత్తవలస మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, ఒబ్బిన నాయుడు, పార్టీ నాయకులు యడ్ల కిశోర్,బొంతల వెంకటరావు, సాయిలక్ష్మి, వాకాడ రాంబాబు, పల్లా భీష్మ, పలు గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.